ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

స్థానిక 249 కి.మీ. వరకు కి.మీ. 16	1-60
కాంట్రాక్టు 250 కి.మీ. 12 నెలలకు ...	1-20
కంచెలు, కిండర్లు, కోర్టు నోటీసులు కి.మీ ...	2-40
కంచెలు అర్థశోపన్యాసాలు కి.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	పంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

సంపుటి 7 : సంచిక 6 ★ సికిందరాబాద్ 6-10-1966 గురువారం ★ 6 పేజీలు: 8 పైసలు

మధుర, తికమ్‌గఢ్‌లలో విద్యార్థులపై పోలీసు కాల్పులు

ఇద్దరిమృతి,పలువురికిగాయాలు: పోలీసు చౌకీలు దగ్ధం: ఆగ్రాలో కూడా దౌర్జన్యచర్యల నిర్బంధం

ఆగ్రా, అక్టోబర్ 5 (పి. టి. ఐ. యు. ఎన్. ఐ)

మధురలో హోళీగేట్ వద్ద దౌర్జన్య చర్యలకు దిగిన విద్యార్థి గుంపుపై పోలీసులు నేడు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు.

విద్యార్థులు రాళ్లు రువ్వగా లాఠీ మోతెత్తేట్టకు. నగర చేతిస్టేట్టకు పోలీసు మూవరించెలెట్టకు గాయాలు కలిగినందుకు పోలీసులు కాల్పులు జరిపారు. అంతకుముందు విద్యార్థులు భరత్‌పూర్ పోలీసు సేవన్‌ను, జహేదూర్ షా పోలీస్ చౌకీని తగులబెట్టారు.

బ్యాదాపన్ జంగాలీమాట పోలీసు స్టేషనుమీదా విద్యార్థులు రాళ్లు గొట్టారు. ఈలోగా పోలీసులు వచ్చి కాపాడాయువు ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

అక్కడ్నుంచి మెయిల్ మజారు ఐదు గడియల పాటు నిలిచేశారు.

నగరంలో 144వ సెక్షన్‌ను నిరవధికంగా అమలుపరచి అన్ని విద్యాసంస్థలను మూసివేశారు.

ఆగ్రాలో పోలీసులు అక్షేపాట్ట విద్యార్థి మూకలపై లాఠీ కాపాయు ప్రయోగాలు చేశారు.

లోపాల్ కు 150 మైళ్ళ దూరంలోని జిల్లా కేంద్రమైన తికమ్‌గఢ్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయం భవనాల గేట్లను నగరగోడ లోపలికి ప్రవేశించి దానిని తగులబెట్టడానికి యత్నించిన విద్యార్థుల సమూహంపై పోలీసులు నేడు కాల్పులు జరిపారు. కాల్పులలో ఇద్దరు గాయపడ్డారని అధికారులు పేర్కొంటున్నారు.

అంతకు పూర్వం పోలీసుల లాఠీఛార్జీలలోను ప్రదర్శకులు రాళ్లు రువ్వి సంఘటనలోను 12 మంది విద్యార్థులు 28 మంది పోలీసులు గాయపడ్డారు.

పోలీసులకు విద్యార్థులకు తికమ్‌గఢ్ వీధులలోను కలెక్టర్ కార్యాలయం ప్రాంతంలోను నేడు ఉదయం గంటల తరబడి తీవ్ర సంఘర్షణలు కొనసాగాయి. విద్యార్థులమీద కలెక్టర్ ఆఫీసు నుంచి పూర్తిగా పంపివేయటం మధ్యాహ్నం దాకా సాధ్యపడలేదు. పాయింట్ కానికి పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. కాని వదంతులు సమావేశాలకు 16 రోజులపాటు నిషేధాజ్ఞల అమలుకు ఉత్తర్వులుజారీఅయినవి. పోలీసుల అత్యాచారాలనుట్ల నిరసనగా ఈ ప్రదర్శనలు జరిగాయి. మధ్య ప్రదేశ్ లోని ఇతర పట్టణాలలో నేడు అటువంటి సంఘటనలేవి జరుగలేదు.

నార్వాల్ పోస్టాఫీసు దోపిడి

జమ్మూ, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

ఇక్కడకు మూడు 16 మైళ్ళ దూరాన పశేపూర్ జిల్లా పరిధిలోనున్న నార్ వాల్ పట్టణంలో శాలేజ్ విద్యార్థులు నేడు పోస్టాఫీసుపై దాడిజరిపి నగదు, స్టాంపులు దోచుకు పోయారు. కళ్యాణిలేనన్ ఆఫీసు భవనానికి నిప్పు పెట్టారు.

పోలీస్ సేవన్ పైకూడా విద్యార్థులు దాడిజరిపారు.

ఆ తరువాత విద్యార్థులు గ్రామానికి తరలివెళ్ళి గ్రామాధికారి ఇంటిపై దాడి జరిపారు.

అగ్రామానికి పోలీసు బలగాలు [illegible] వచ్చి చేరారు.

ఇదిఇలాఉండగా జమ్మూ తదితరపట్టణాలలో విద్యార్థులపై పోలీసులుజరిపిన అత్యాచారాలకు నిరసనగా వేలాది మందివిద్యార్థులు నేడుసమ్మెలు చేసు

(మిగతా 6వ పేజీలో)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 5 (పి. టి. ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకార్యవర్గ సమావేశం అక్టోబర్ 17న జరుగుతుంది. సమావేశాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ సమావేశం చర్చిస్తుందని పార్టీ కార్యదర్శి నేడు ప్రకటించారు.

మధురలో హోళీగేట్ వద్ద దౌర్జన్య చర్యలకు దిగిన విద్యార్థి గుంపుపై పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు.

ఆగ్రా స్టేషన్‌పై దాడి: తాజ్ ఎక్స్‌ప్రెస్ ధ్వంసం

ఆగ్రా, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

ఆగ్రా - కాన్పూర్ మొదలైన వివిధ పట్టణాలలోని విద్యార్థుల ప్రదర్శనలపై పోలీసుల అత్యాచారాలపట నిరసన సూచనగా నేడు ప్రదర్శనలు జరిపిన ఆగ్రా విద్యార్థులు రైల్వే స్టేషన్‌లో కొంతభాగాన్ని దగ్ధం చేశారు. పోస్టు ఆఫీసులను దోపిడిచేశారు. పోలీసు చౌకీలపై దాడులు జరిపారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉద్రేకపూరిత జరిగినవి విద్యార్థులు అల్లరి చాళుర్యాన్నారు. నిరసనలను ట్రాఫిక్ నిగ్రహించ్చ ధ్వంసం చేశారు.

పెక్కుమంది విద్యార్థులకు పోలీసులకు మధ్య సంఘర్షణలు జరిగాయి. పోలీసుమూవరించెలెట్టకు శ్రీ రాదేశ్యామ్. ఇద్దరు డెప్యూటీ మూవరెంటెంటులు పలువురు కానిస్టేబుళ్ళు విద్యార్థులు రాళ్ళుదెబ్బల పలికలగా గాయపడ్డారు.

విద్యార్థులు రాళ్ళు-మండి రైల్వే స్టేషన్ పై దాడిజరిపి బుకింగ్ ఆఫీసును ధ్వంసం చేశారు. ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన ఒక బస్సుకు వారు నిప్పు పెట్టారు. మరి 8 బస్సులను చెడగొట్టారు. వెంటనే బస్సు సర్వీస్‌లను నిలిపివేయటం జరిగింది.

భారత రైల్వేలకు గర్వకారణమైన తాజ్ ఎక్స్‌ప్రెస్ పై ప్రదర్శకులు రాళ్ళు రువ్వి కిటికీల అద్దాలను ధ్వంసం చేశారు. కంబన్ పైర్ మూసి ప్రయాణీకులలోకరు గాయపడ్డారు. తుఫాన్ ఎక్స్‌ప్రెస్‌ను కంట్రోల్ స్టేషన్‌కు మరలించటం జరిగింది.

పూలటీలజార్ పోస్టు ఆఫీసు రికార్డులను వారు తగులబెట్టారు. ముజఫర్ ఖాన్ పోస్టుఆఫీసులో ఫర్నిచర్‌ను ప్రదర్శకులు ధ్వంసం చేశారు.

హరిపర్వత్ పోలీసుస్టేషన్, కొత్వాలి చిత్తిండ్ పోలీసుస్టేషన్‌లపై విద్యార్థులు దాడులుజరిపి భవనాలకు, ఫర్నిచర్‌కు నిప్పంటించి నష్టంకలిగించారు.

కళ్లోలాలు చెలరేగినవెంటనే మూర్కెట్టన్ని మూసివేయబడినాయి.

కుతిమంజార్ ఖాన్, కచేరీమాట్ ప్రాంతాలలో గుంపులకు చెదరగొట్టటానికి పోలీసులు కాల్పులు ప్రయోగం జరిపారు.

ప్రదర్శకులు కళ్లెత్రాళ్లను అవరణలో తొరబడి జిల్లాపరిషత్ అధికారి కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు.

రెండు సినిమాహాళ్లపై కూడా విద్యార్థుల దాడులుజరిగాయి. కళ్లోలిత ప్రాంతాలలో ఉక్కుకిరస్తాన్లు దరిచేసిన పోలీసులు గస్తీతిరుగుతున్నారు.

నేడు అలహాబాద్ బంద్‌కు విద్యార్థుల విజ్ఞప్తి

అల్లాహాబాద్, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పోలీసుల అత్యాచారాలకు నిరసనగా అల్లాహాబాద్ విద్యార్థులు నేడు దేశీయాంగ మంత్రి శ్రీ నందా యు. పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత

(మిగతా 6వ పేజీలో)

రష్యాపై చైనా విమర్శ

హాంగ్ కాంగ్, అక్టోబర్ 5 (రాయిటర్)

రష్యా, అమెరికా మధ్య కొరియా సమస్యపై నిర్వహించిన పూర్వ ప్రయత్నాలను ప్రతిపాదనను చైనా నేడు విమర్శించినది.

ఆగ్నేయఆసియా దేశాలలో ఉప రాష్ట్రపతి పర్యటన

పింగపూర్, అక్టోబర్ 5 (రాయిటర్)

ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ యీ నెల 8వ తేదీ నుండి థాయ్‌లాండ్, కాంబోడియా, సింగపూరు మలేషియాలలో పర్యటిస్తారు.

థాయ్‌లాండ్ పాయకలతో ఆయన ప్రత్యేక సమస్యపైనా చర్చించరు. ఐతే సౌహార్దా మూవరంగా థాయ్‌పాయకుండదరని అయన కలుసుకుంటారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్ థాయ్ ప్రధాని మార్షల్ సారాత్ తనిక చోరన్‌ను, ప్రతిపక్ష ప్రతినిధులను కలుసుకుంటారు. 10 వ తేదీన థాయ్ రాజును కలుసుకుంటారు. 11 వ తేదీన కాంబోడియా రాజధానికి బయలుదేరుతారు.

14 వ తేదీన ఆయన సింగపూర్ వస్తారు. 16 వ తేదీ కౌలాలంపూర్ కు బయలుదేరి వెడతారు.

ఈనెల 28, 29న వియత్నామ్‌పై మనిలాలో శిఖరాగ్రసభ

మనిలా, అక్టోబర్ 5 (ఎ. యస్. పి)

వియత్నామ్‌పై నేడు రాజ్యాంగ శిఖరాగ్ర సమావేశం మనిలాలో అక్టోబర్ 23 [illegible] తేదీలలో జరుగుతుందని ఫిలిప్పైన్ ప్రెసిడెంటు ఫెర్డినాండ్ మార్కోస్ ప్రకటించారు.

ఈ సమావేశం అక్టోబర్ 18 వ తేదీ నాడే ప్రారంభం కావలసింది.

సమావేశం అరగడజానికి ముందుగా విదేశాంగ మంత్రుల లేక విదేశాంగ కార్యదర్శుల సమావేశం జరుగుతుందని ప్రెసిడెంటు ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ వియత్నామ్‌లో మాట్లాడుతూ, ఆగ్నేయ ఆసియాలో కూడా శాంతి నెలకొల్పడానికి, ఆస్ట్రేలియా న్యూజీలాండ్ థాయ్‌లాండ్ దక్షిణ కొరియా, దక్షిణ వియత్నామ్, అమెరికా ఫిలిప్పైన్‌లు పాల్గొనే ఈ సమావేశంలో, కొలివి విశ్వాసాత్మక చర్య గైకొంటారని ఈ ప్రకటనలో చెప్పారు.

వియత్నామ్‌లో అమెరికా సేనలను పెంచే సూచన

వాషింగ్టన్, అక్టోబర్ 5 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ యుద్ధానికి సంబంధించి అమెరికా ప్రభుత్వం లోగడ మంజూరు చేసిన గ్రాంట్లకంటే సైనిక బలాల తగ్గింపుకంటే, వచ్చేవారం అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమారా అరువనున్న దక్షిణ వియత్నామ్ పర్యటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నట్టు ఇక్కడి అభిజ్ఞ వర్గాల వారు భావిస్తున్నారు.

అమెరికా రక్షణ మంత్రి అరురోజుల పర్యటన నిమిత్తం శనివారంనాడు వాషింగ్టన్ నుండి బయలు దేరుతారు. అయనతో కూడా అమెరికా సైనిక దళాల అధినేత జనరల్ ఎరల్ విలర్, పలువురు ఇతర అధికారులు వెడతారు.

శాంతిసాధనకై వాషింగ్టన్ చేసిన అభ్యర్థనలను ఉత్తర వియత్నామ్ తిరస్కరించడం కొనసాగించి వస్తేయితే మాతమనగా సైగొనవలసిన ముందుచూపుతో సైనికచర్యలదృష్ట్యా ప్రస్తుతం అక్కడ ఉన్న 818,000 మంది అమెరికా సైనిక దళాలు చాలు వా లేక బాటిసంఖ్యా బలాన్ని పెంచించవలసివుంటుందా అనే విషయాన్ని మెక్‌నమారా నిర్ణయించడం సంభవం.

నవంబర్ నెలలో జరగనున్న ఎన్నికల అనంతరం, ప్రెసిడెంటు జాన్సన్ వియత్నామ్‌కు ఎక్కువ సైనికదళాలను పంపే విషయంలో నిర్ణయం గైకొనవచ్చునని ఇక్కడి వర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

వియత్నామ్‌లో అమెరికా సైనిక దళ సంఖ్యాబాహుళ్యం క్రమేపి పెరిగి అక్షరాలుశాలం బాటికి అమెరికా సైనిక దళాలసంఖ్య 400 000 ఉండవచ్చును.

వియత్నామ్ యుద్ధానికి రక్షణఖర్చు పలాలనిమిత్తం అదనంగా ప్రత్యేక మంజూరు చేయాలని ప్రెసిడెంట్ జాన్సన్ కాంగ్రెస్‌ను కోరడం తథ్యం.

అమెరికా రక్షణమంత్రి ఈ పర్యటనానంతరం ప్రెసిడెంటు జాన్సన్‌కు నివేదించే అంశాలు ఈ మాసాంతంలో మనిలాలో జరగనున్న 7మిత్రరాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పరిశీలనకు వస్తాయి.

అమెరికా సైన్యాలు ఉపసంహరిస్తేనే శాంతి చర్చలు

వియత్నామ్ యుద్ధం శాంతియుత పద్ధతుల ద్వారా ముగించడం కాని లేక కనీసం ఒప్పందాలు పాటించడం గాని వియత్నామ్‌నుండి తమ సైన్యాలను ఉపసంహరించినపుడు మాత్రమే సంభవమని చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ చెప్పినట్టు చైనా వార్తాసంస్థ పేర్కొటించింది.

"వియత్నామ్‌నుండి అమెరికా దళాలను పనిటనే ఉపసంహరించడమే వియత్నామ్ సమస్యపరిష్కారానికి ప్రధాన పరిష్కారం. కాగల దని యావత్ప్రపంచం ప్రజలు భావిస్తున్నారు. సైన్యాల ఉపసంహరణ జరగకపోతే అసలు ఒప్పందాలను గురించి ప్రస్తావించడం కేవలం అపచారం"

చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ ఉపన్యాస ధోరణిని అనుసరించి పరిశీలకులు పూర్వం కమ్యూనిస్టు చైనా జారీ చేసిన అధికార ప్రకటనల ధోరణికి, ఈ ప్రకటనకూనికి వ్యత్యాసం ఉన్నట్టు అభిప్రాయ పడుతున్నారు.

టోంకినియా ప్రతినిధివర్గం గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ ఉపన్యాసిస్తూ పై విధంగా చెప్పారు.

వియత్నామ్ సమస్యపై మాస్కో మధ్యవర్తిత్వం

అమెరికా చైనాల మధ్య పోరాటం కొనసాగాలని రష్యా కోరడంలేదని మాస్కోలో అమెరికా రాయబారిగా వుండి పదవీవిరమణ చేస్తున్న కోలర్ చెప్పారు.

హనోయ్ ప్రజలు స్వయంగా శాంతిని కోరితేతప్ప వియత్నామ్ వ్యవహారాలలో రష్యా మధ్యవర్తిత్వంవహించే అవకాశం లేదని కూడా ఆయన అన్నారు.

500 కిట్లకు పథకం ప్రణాళిక కుదింపు

అక్టోబరు 11న ముసాయిదాపై సలహా సంఘం పరిశీలన

హైదరాబాద్, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

నేడువందల కోట్ల పెట్టుబడి అంచనాలతో సిద్ధంచేసిన రాష్ట్ర చతుర్థ ప్రణాళిక ముసాయిదాను 500 కోట్లకు కుదించడానికి పునః పరిశీలన పొగిస్తున్నారు.

జాతీయ ప్రణాళిక కుదింపు దృష్ట్యా రాష్ట్ర ప్రణాళిక ముసాయిదాను కూడా పునః పరిశీలి చవలసి వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఆశించగల సహాయం 860 నుండి 860 కోటుమధ్య ఉంటుంది తక్కువ 140కోట్లు రాష్ట్రంలో సమకూర్చుకొనవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం తలపోసున్నది

పునః పరిశీలనానంతరం ప్రణాళిక ప్రతిపాదనలు అక్టోబరు11న ప్రణాళిక సలహా సంఘ పరిశీలనకు వస్తాయి

మూడవ ప్రణాళిక పెట్టుబడి 806 కోట్లు మాత్రమే జనవరికి 849 కోట్ల వ్యయంతో ప్రణాళిక పూర్తి అయింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికపై కేంద్రంతో సవరణలు మొదటివారంలో చర్చలు జరుపుతుంది

మూడవ ప్రణాళికలో ఇచ్చినట్టు 69 శాతం కాకుండా ఈ పారి 80 శాతం సహాయం మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్రాన్ని అభ్యర్థించింది.

ఎన్నికలలో పోటీ గురించి సంజీవయ్య నిర్ణయం గైకోలేదట

హైదరాబాద్, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

వచ్చే ఎన్నికలలో లోక్‌సభ లేదా రాష్ట్ర అసెంబ్లీ పోటీచేయాలా లేక 1970 వరకు రాజకీయాలలోనే పత్యులుగా కొనసాగాలా అన్న విషయంలో ఇంకా ఎటువంటి నిర్ణయం గైకొనలేదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ అన్నారు.

పదవ కార్యక్రమ పరంగా పనులు పెట్టుకోవాలని గడువుఉన్నదని ఆలోగా ఆలోచించుకోవచ్చునని ఆయనఅన్నారు.

నేడే ఆస్పత్రినుండి ఛాగ్లా విడుదల

లోకాయి, అక్టోబర్ 5 (పిటిఐ)

కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. ఛాగ్లా రేపు ఆస్పత్రినుండి విడుదలవుతున్నారు. అయితే డిల్లీ వెళ్ళేముందు మరికొన్ని రోజులు ఆయన బొంబాయిలోనే విశ్రాంతి తీసుకుంటారు.

వచ్చేసంవత్సరం ఆహార పరిస్థితి పట్ల సుబ్రహ్మణ్యం ఆశాభావం

కలకత్తా, అక్టోబర్ 5 (యు. యస్. ఐ)

ఈ హెడాడి దేశంలో పెక్కు ప్రాంతాలలో వర్షాలు లేకపోయినప్పటికీ, వచ్చే సంవత్సరం ఆహార పరిస్థితి మెరుగుగానే ఉంటుందని కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆశాభావం వ్యక్తం చేశారు.

అయితే బీహార్, ఉత్తరప్రదేశ్ కూర్పు ప్రాంతాలలో మాత్రమే వచ్చే సంవత్సరం ఆహార పరిస్థితి మరింత క్లిష్టం కావచ్చు నని కూడా ఆయన అన్నారు.

బెంగాల్‌కు ఆహార ధాన్యాల సరఫరా విషయమై కేంద్రం లోగడ ఇచ్చిన హామీలంటే 78 వేల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా సరఫరా చేయడానికి అంగీకరించినట్టు శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

బెంగాల్‌లో ఆహార పరిస్థితిపై ముఖ్యమంత్రి పి. సి. సేన్‌తో చర్చలు జరిపిన తరువాత శ్రీ సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడారు.

ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

భువనేశ్వర్, అక్టోబర్ 5 (పిటిఐ)

ఒరిస్సాలో గత మాసం ఏర్పడిన మంత్రివర్గంలో పర్వడిన సంక్షోభంపై వచ్చిన ఆరోపణలు కాయిదా తిర్మాణాలను అనుమతించడానికి స్పీకర్ నిరాకరించడంతో నిరసనగా ఒక ఇండిపెండెంట్ ప్రతిపక్ష సభ్యుడుతప్ప ప్రతిపక్ష సభ్యులందరూ నేడు అసెంబ్లీ నుండి వాకౌట్ చేశారు.

గవర్నరుకు అందితేతప్ప మంత్రుల రాజీనామాలు పరిశీలన కలేవని స్పీకర్ అన్నారు పార్టీ పాయకులకి రాజీనామాలసమర్పణ పార్టీ అంతరంగిక వ్యవహారంగా పరిగణించవలసి ఉంటుందని అయన స్పష్టపరిచారు.

మంత్రుల రాజీనామాల వ్యవహారం కాంగ్రెస్ పార్టీ అంతరంగిక సమస్య మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌతరాయ్ అన్నారు.

స్పీకరు ఈ విషయాన్ని ఇంతటితో వదిలివేయాలని ఆలోచించాలని అంటూ తీసుకొని పదవాయతిరాజీ మంత్రిని ప్రకటన చేయవలసిందిగా కోరారు. మంత్రి ప్రకటన చేస్తూండగా అనేక మంది ప్రతిపక్ష సభ్యులు అయనను కూర్చోబెట్టడానికి గట్టిగా అరిచారు. ఆ అదుపులోనే మంత్రి తన ప్రకటనను ముగించి కూర్చున్నారు. కాయిదా తీర్మానాలను అనుమతించవద్దనుకు నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సింగ్ దేవ్ సభ నుండి వెళ్ళిపోయారు.

ఆ తర్వాత కొంతసేపటికి ప్రతిపక్ష సభ్యులు తిరిగి సభలోకి వచ్చారు.

ఒరిస్సాలో త్రిసభ్య వేతన కమిషన్

భువనేశ్వర్, అక్టోబర్ 5 (యుఎన్ఐ)

ఒరిస్సా లో ప్రభుత్వోద్యోగుల వేతనాలపెంపుకు, పదవుల్లో ప్రయోగత్వం తదితర విషయాలను పరిశీలించడానికి ఒరిస్సా ప్రభుత్వం ఒక ముగ్గురు సభ్యులతో ఒక వేతన కమిషన్‌ను నియమించినది 1967 జనవరి నెలాఖరులోగా నివేదిక సమర్పించాలని ఆ కమిషన్‌ను కోరడం జరిగింది

నాగాలాండ్‌లో పోరాట విరమణ గడువు పొడిగింపు

కోహిమా, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

నాగాలాండ్‌లో పోరాట విరమణ గడువు అక్టోబర్ 15వ తేదీ నుండి మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ అస్సాం, నాగాలాండ్‌ల గవర్నర్ శ్రీ నిర్మలవోయ్ నేడు ఉత్తర్వులుజారీచేశారు.

విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యంపై దర్యాప్తునకు ఉన్నతాధికార కమిషన్

అక్టోబర్ 5 (యుఎన్ఐ)

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని తొలగించడానికి గైకొనవలసిన చర్యలను గురించి ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికై కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించినది.

కేంద్ర హోమ్ శాఖామంత్రి శ్రీ జి. యల్ నందా ఈ సంఘానికి అధ్యక్షులు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ సంతానుజ దేశముఖ్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ డి. యస్. కొఠారి సుప్రసిద్ధ పాత్రికేయ శాస్త్రవేత్త శ్రీ శ్రీ నివాసన్ యస్. పి. పి. మాజీ డైరెక్టర్ మేజర్ జనరల్ విశేంద్రసింగ్ ఈ సభ్యులు సభ్యులు

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని తొలగించడానికి గైకొనవలసిన చర్యలు, విద్యార్థుల సమస్యలు న్యాయమైన కోర్కెలు తీర్చడానికై ప్రత్యేక యంత్రాంగంగురించి ఈ సంఘం కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇస్తుంది.

విద్యావేత్తల సంఘం

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలు సభ్యులుగా ఈ సంఘాన్ని నియమించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయించింది.

ఈ విషయంలో కేంద్ర విద్యా కమిషన్ తీసిన నిర్ణయాలపై నేడు ఇక్కడ కమిషన్ సమావేశంలో చర్చ జరిగినది.

దేశంలోగల విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు అధ్యాపకుల మధ్య సంబంధాలు ఈ సంఘం పరిశీలించి తగు సూచనలు చేస్తుంది.

నవంబర్ 1 నుండి లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

లోక్‌సభ శీతాకాల సమావేశాలు నవంబర్ 1న ప్రారంభమై డిసెంబర్ 2న సమాప్తమౌతాయి

పత్యుల అవదికార బిల్లులు తీర్మానాలకు ఐదు రోజులలో పన్నెండున్నర గంటలు కేటాయించారు

సమావేశంలో అధికారాలాన్ని అధికార బిల్లులను ఆమోదించడానికే ప్రత్యేకించటం జరిగింది. ప్రస్తుతం పరిశీలనలో ఉన్న పెండింగులు సవరణ బిల్లులో పాత వివిధ బిల్లులను ఈసమావేశంలో ఆమోదించటం జరగనిపక్షంలో వాటిని తిరిగి కొత్తబిల్లులుగా మాతనపార్లమెంటులో ప్రవేశపెట్టవలసిఉంటుంది.

రష్యాపై చైనా విమర్శ

హాంగ్ కాంగ్, అక్టోబర్ 5 (రాయిటర్)

రష్యా, అమెరికా మధ్య కొరియా సమస్యపై నిర్వహించిన పూర్వ ప్రయత్నాలను ప్రతిపాదనను చైనా నేడు విమర్శించినది.

ఆగ్నేయ ఆసియా దేశాలలో ఉప రాష్ట్రపతి పర్యటన

పింగపూర్, అక్టోబర్ 5 (రాయిటర్)

ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ యీ నెల 8వ తేదీ నుండి థాయ్‌లాండ్, కాంబోడియా సింగపూరు మలేషియాలలో పర్యటిస్తారు.

థాయ్‌లాండ్ పాయకలతో ఆయన ప్రత్యేక సమస్యపైనా చర్చించరు. ఐతే సౌహార్దా మూవరంగా థాయ్‌పాయకుండదరని ఆయన కలుసుకుంటారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్ థాయ్ ప్రధాని మార్షల్ సారాత్ తనిక చోరన్‌ను, ప్రతిపక్ష ప్రతినిధులను కలుసుకుంటారు 10 వ తేదీన థాయ్ రాజును కలుసుకుంటారు. 11 వ తేదీన కాంబోడియా రాజధానికి బయలుదేరుతారు.

14 వ తేదీన ఆయన సింగపూర్ వస్తారు. 16 వ తేదీ కౌలాలంపూర్ కు బయలుదేరి వెడతారు.

వియత్నామ్‌లో అమెరికా సేనలను పెంచే సూచన

వాషింగ్టన్, అక్టోబర్ 5 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ యుద్ధానికి సంబంధించి అమెరికా ప్రభుత్వం లోగడ మంజూరు చేసిన గ్రాంట్లకంటే సైనిక బలాల తగ్గింపుకంటే, వచ్చేవారం అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమారా అరువనున్న దక్షిణ వియత్నామ్ పర్యటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నట్టు ఇక్కడి అభిజ్ఞ వర్గాల వారు భావిస్తున్నారు.

అమెరికా రక్షణ మంత్రి అరురోజుల పర్యటన నిమిత్తం శనివారంనాడు వాషింగ్టన్ నుండి బయలు దేరుతారు. అయనతో కూడా అమెరికా సైనిక దళాల అధినేత జనరల్ ఎరల్ విలర్, పలువురు ఇతర అధికారులు వెడతారు.

శాంతిసాధనకై వాషింగ్టన్ చేసిన అభ్యర్థనలను ఉత్తర వియత్నామ్ తిరస్కరించడం కొనసాగించి వస్తేయితే మాతనమనగా సైగొనవలసిన ముందుచూపుతో సైనికచర్యలదృష్ట్యా ప్రస్తుతం అక్కడ ఉన్న 818,000 మంది అమెరికా సైనిక దళాలు చాలు వా లేక బాటిసంఖ్యా బలాన్ని పెంచించవలసివుంటుందా అనే విషయాన్ని మెక్‌నమారా నిర్ణయించడం సంభవం.

నవంబర్ నెలలో జరగనున్న ఎన్నికల అనంతరం, ప్రెసిడెంటు జాన్సన్ వియత్నామ్‌కు ఎక్కువ సైనికదళాలను పంపే విషయంలో నిర్ణయం గైకొనవచ్చునని ఇక్కడి వర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

వియత్నామ్‌లో అమెరికా సైనిక దళ సంఖ్యాబాహుళ్యం క్రమేపి పెరిగి అక్షరాలుశాలం బాటికి అమెరికా సైనిక దళాలసంఖ్య 400 000 ఉండవచ్చును.

వియత్నామ్ యుద్ధానికి రక్షణఖర్చు పలాలనిమిత్తం అదనంగా ప్రత్యేక మంజూరు చేయాలని ప్రెసిడెంట్ జాన్సన్ కాంగ్రెస్‌ను కోరడం తథ్యం.

అమెరికా రక్షణమంత్రి ఈ పర్యటనానంతరం ప్రెసిడెంటు జాన్సన్‌కు నివేదించే అంశాలు ఈ మాసాంతంలో మనిలాలో జరగనున్న 7మిత్రరాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పరిశీలనకు వస్తాయి.

అమెరికా సైన్యాలు ఉపసంహరిస్తేనే శాంతి చర్చలు

వియత్నామ్ యుద్ధం శాంతియుత పద్ధతుల ద్వారా ముగించడం కాని లేక కనీసం ఒప్పందాలు పాటించడం గాని వియత్నామ్‌నుండి తమ సైన్యాలను ఉపసంహరించినపుడు మాత్రమే సంభవమని చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ చెప్పినట్టు చైనా వార్తాసంస్థ పేర్కొటించింది.

"వియత్నామ్‌నుండి అమెరికా దళాలను పనిటనే ఉపసంహరించడమే వియత్నామ్ సమస్యపరిష్కారానికి ప్రధాన పరిష్కారం కాగల దని యావత్ప్రపంచం ప్రజలు భావిస్తున్నారు. సైన్యాల ఉపసంహరణ జరగకపోతే అసలు ఒప్పందాలను గురించి ప్రస్తావించడం కేవలం అపచారం"

చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ ఉపన్యాస ధోరణిని అనుసరించి పరిశీలకులు పూర్వం కమ్యూనిస్టు చైనా జారీ చేసిన అధికార ప్రకటనల ధోరణికి, ఈ ప్రకటనకూనికి వ్యత్యాసం ఉన్నట్టు అభిప్రాయ పడుతున్నారు.

టాంకినియా ప్రతినిధివర్గం గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ ఉపన్యాసిస్తూ పై విధంగా చెప్పారు.

వ

పంచాంగం

గురువారం అక్టోబర్ 6

శ్రీ విశ్వావసు నామ సంవత్సర, భాద్రపద శుక్ల ఉదయం గం 7-20 నిం వరకు తదుపరి పంచమి మృగశిర పాయంత్రం గం 6-48 నిం వరకు తర్వాత ఆర్ద్ర వర్జ్యం రాత్రి గం 2-14 నిం నుండి గం 3-50 నిం వరకు.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయోజనములకూ స్త్రీదారంగ సంబంధి విషయములకూ స్త్రీక్యు లేవీకూ, వ్యాపారపు ఒప్పందములకు గృహారంభమునకు మాట్లాడుకొనుట గృహములు భూములు కొనుగోలు చేయుటకు శుభము కాదు

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత, నాటక చలన చిత్రరంగ సంబంధి విషయములకూ. ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ బంధు మిత్రులనుండి సహాయం పొందుటకూ శుభము.

వ్యాపారరంగం;- బంగారము ధర యథాతథముగా నుండును. కొండి మూలెలు. మూలికలు. ప్రతి అవసరాల, స్టాకులు పెర్లధర హెచ్చును.

ఆంధ్రభూమి

గురువారం 6, అక్టోబర్ 66

వేళగాని వేళలో విదూషకులు

డాక్టర్ రామ్ మనోహర్ లోహియాగారు హైదరాబాదులో పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ తన సమాజ ధోరణిలో పెక్కు విషయాలపై అభిప్రాయాలనూ, ఆశాభావాన్ని వ్యక్తీకరించారు. ఆయనది పాండిత్యం నంటి మేధస్సు. ఏకకాలంలో పెక్కు సమస్యల గురించి అద్భుతంగా ఆలోచించి అంతవరకూ ఎవరికీ స్ఫురించని పరిష్కార మార్గాలను, చిట్కాలను వెదజల్లగలరు. అవి మౌఖికంగా గోచరించి తళతళా మెరుస్తాయిగాని పాటి ప్రయోజనం అంతవరకే; నిశితంగా పరిశీలించి రాజకీయ రంగంలో ఇంగితజ్ఞానం అనే నికషంపైన పరీక్షిస్తే పూర్తిగా నిరుపయోగమని తేలిపోతాయి.

అతే ఆయనలో ఒకవింత ఆకర్షణఉంది. నేలమీద నడవకండా అహరహమూగాలిలో పల్టీలు కొడుతూంటారు. గనక అదొక ఆకర్షణ. పదగుంభనం, ఏదీ జీర్ణంగాని పాండిత్య ప్రకర్షణ బ్రహ్మాండంగా ఉన్నాయి గనుక, ఎల్లప్పుడూ ఆయనకు అనుయాయులుంటారు. పైగా స్వార్థ రహితుడు; చిత్తశుద్ధిని ఎవరూ శంకించడానికిఆస్కారం లేదు. రంగురంగుల ఆలోచనలను, సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ఉత్పత్తి చేయగల మేధావి. వ్యక్తిలో అలసట లేని ఉత్సాహం ఉంది

అవన్నీ కలిసినవారికి కొందరు దిగ్భ్రాంతి చెందడం సహజం. రాజకీయ రంగంలో నిర్మాణాత్మంగా ఏదైనా సాధించడానికిగాని, ప్రతిపక్షాన్ని స్థిరమైన ప్రాతిపదికపైన నిర్మించి క్రమంగా బలం సముపార్జించడానికిగాని ఆ ప్రతిభలు ఎంగకూ కొరగావని యిప్పటికి ఆయన గ్రహించలేదు; అనుయాయులు ఎలా గ్రహించగల్గుతారు? అందువలనే డాక్టర్ లోహియా వాయకత్వం ఎదగదు, తరగదు. ఒకే స్థాయిలో ఉంటుంది. గొప్ప మేధావి అనే సత్కీర్తి చెరగదు. రాజకీయ రంగస్థలంపైన ఆయన పాత్ర అప్పుడప్పుడు రక్తికట్టేటట్టుగా ఉంటుంది: అంతవరకే ఆపాత్ర ప్రయోజనం. కథాగమనానికి పాత్రం ఏ విధంగా మారతోడ్పడదు.

వ్యక్తిగత జీవితంలో ఎలానే రాజకీయాలలోకూడా కొందరికి అకారణంగా ప్రతిష్ఠ వస్తుంది; మరికొందరికి స్కారణంగా అప్రతిష్ఠ వస్తుంది రెండింటికి సహేతుకమైన కారణాలుండవు తర్కానికి. నిశిత పరిశీలనకూ నిలకడ లేవు పరిజ్ఞానికం మనస్సులో ఒక అభిప్రాయం స్థిరంగా ఏర్పడిన తర్వాత యిక మారదు; తీవ్రాతి తీవ్రమైన సంఘటనలు రెండు మూడు జరిగి ప్రజానీకానికి పెద్ద కెరటంవంటి హెచ్చరికలు రావాలి. వస్తే అప్పుడు కొంచెం ఆలోచించడం ప్రారంభమవుతుంది.

డాక్టర్ లోహియాగారు మహామేధావి. అఖండ రాజ్యతంత్ర నిపుణుడు; సినిమా సోషలిజాన్ని ప్రబోధించగల్గే ఏకైక సిద్ధాంతి. ఇవి తిరుగులేని సత్యాలు. కొంచెం తర్కానికి దిగినా ఆయన అనుయాయులు గుడ్లెర్ర చేస్తారు.

భక్తులతో వచ్చిన చిక్కు అదే!

అదే విధంగా శ్రీ అశోక మెహతాగారు గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త అని దేశంలో స్థిరమైన ప్రతిష్ఠ పొందుకొన్నది విద్యాసంస్థులలోనే కాక పాలకవర్గంలో కూడా కొందరికి అదే అభిప్రాయం ఉంది. నేటి యథార్థ పరిస్థితులకూ, ఆయన పాఠ్య గ్రంథ సిద్ధాంతాలకూ పొంతనకుదరక దేమోనని చిన్న సందేహాన్ని వెలిబుచ్చడం కూడా ప్రమాదకరం. ఆయన పాండిత్యాన్ని ఎవరూ శంకించ కూడదు పోనీ ఆయన మహామహా ఆర్థిక శాస్త్రవేత్త అని విశ్వసించే వారిలో అత్యధికులకు ఆ శాస్త్రంలో ఏనమాలు తెలుసునా అంటే- తెలియవు!

ఒక పట్టాన ఎవరికీ బోధపడని,అర్థనమన్వయం కుదరని ఒకానొక మాంత్రిక భాషలో శ్రీ అశోక మెహతాగారు దేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రవచిస్తూంటారు! భాష,భావన,— రెండూ ఎంతగజిబిజిగా ఉంటే అంత గొప్ప పాండిత్యం ఉన్నట్టు లెక్క!

పాలకవర్గమూ, ప్రతిపక్షాలూ అన్నీ అయోమయపు ఆదర్శాలనూ, సిద్ధాంతాలనూ ఆరాధిస్తున్నాయి. ప్రతిపక్షాలలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీ, జనసంఘమూ, ఆ రెండింటికి మాత్రమే స్పష్టమైన, నిర్దిష్టమైన లక్ష్యాలున్నాయి; ఆలోచనా శక్తి ఉంది. వాళ్లకు ఏం కావాలో వాళ్లకు క్షుణ్ణంగా తెలుసును. అవి సాధించే మార్గమేమిటో తెలుసును దేశంలో వివిధ రంగాలలో పరిణామాలు ఎలా ఉన్నాయి? అని ఎక్కడికి దారితీస్తాయి? విదేశాలు మనపట్ల ఎలా ప్రవర్తిస్తాయి? —అన్నింటి గురించీ రెండు పార్టీల వారూ ప్రాజ్ఞతతో అంచనాలు వేసుకుంటున్నారు.

వామపక్ష కమ్యూనిస్టుల లక్ష్యాలూ, జనసంఘం లక్ష్యాలూ ఉత్తర, దక్షిణ ధ్రువాల వంటివి కావచ్చు. అతేకం, వాళ్ళ ఆలోచనలలో గజిబిజి, భ్రాంతి, అయోమయం — ఏవీ లేవు. ఎన్నికలలో ఓడినా, నెగ్గినా, స్థిరచిత్తంతో తమ లక్ష్యాలకోసం కృషి చేస్తారు

కాంగ్రెస్ అనేది కలగూరగంప సంస్థ. ధనబలం అధికారబలం ఉన్నాయి. ఆ రెండింటితోనూ పదవులను సుస్థిరం చేసుకోగలరేమో. ఏదో విధంగా అధికారాన్ని నిలబెట్టుకోవడం తప్ప మరొక ఆశయం గాని, లక్ష్యంగాని లేదు దేశంలో పరిణామాలు ఎలా ఉన్నాయో. విదేశాలు ఇండియా విషయంలో ఎటువంటి పథకాలు వేసుకుని గడుసుగా అమలు జరుపుతున్నాయో. ఎటువల దేశానికి రాబోయే హానీ ఏమిటో అవగాహన చేసుకోగల్గే శక్తి కూడా పాలకవర్గంలో హరించిపోయింది ఎన్నిప్రమాదాలు పొంచి చూస్తున్నా యోకూడా పాలకవర్గం గ్రహించ తప్పనిసరి అలోచించలేక పోతున్నది

సరిగా యిలాంటి సమయంలో ప్రతిపక్షాలు [వామపక్ష కమ్యూనిస్టులూ, జనసంఘం మినహా] పసితనంగా ప్రవర్తించి, ఎన్నికల తర్వాత ఏ రాష్ట్రంలోనైనా తమకు అధికారంవస్తే తాము చేయబోయే తతంగాన్ని తలచుకుని యిప్పటినుండి సంబర పడుతున్నాయి.

జాతీయ రాజకీయ దృశ్యాన్ని చూసి ముచ్చట పడాలా,ఆందోళన చెందాలా? ఇరవై సంవత్సరాల స్వాతంత్ర్యం తరవాత దేశం యీ స్థితిలో ఉంది. డాక్టర్ లోహియా వంటి విదూషకులే అధికంగా గోచరిస్తున్నారు.

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు సమస్య

ఢిల్లీలో 9వ తేదీన కాంగ్రెస్ వర్కింగు కమిటీ చర్చ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (పి. టి. ఐ)

కాంగ్రెస్ వర్కింగుకమిటీ ఈనెల 9వ తేదీన ఇక్కడ సమావేశమవుతుంది మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు విషయంపై చర్చ జరుగుతుంది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ను ఈ సమావేశానికి ఆహ్వానించారు. వర్కింగుకమిటీ సభ్యుడైన మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పకూడా ఈసమావేశంలో పాల్గొంటారు.

ఈ వివాదపరిష్కారానికై సిఫార్సులు చేయదలచిన ఏకసభ్య కమిషన్ పరిశీలించదలచిన అంశాలనందర్భంలో తమకు సంతృప్తి కుదరలేదని, ఇద్దరు ముఖ్యమంత్రులూ కాంగ్రెస్ అధ్యక్షునకు ఇదివరకే నివేదించారు.

ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటుచేయాలని వర్కింగుకమిటీ భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి ముందుగా ఈ సమస్యపై అమోదయోగ్యమైన పరిష్కారమార్గం సూచించడానికి కట్టకడపటి యత్నం చేయడం సంభవం.

వర్కింగ్ జనరల్ ఎన్నికల అనంతరం ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటుచేయాలని కొందరు అధిష్ఠానవర్గ సభ్యులు అభిప్రాయ పడుతున్నట్టు తెలుస్తోంది.

యు.జి. స్కేళ్లు అమలుపరచాలని కాలేజీ ఉపాధ్యాయుల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 5 (ఎ. ఎన్. ఎస్)

అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులకు యు. జి. సి. వేతనాల స్కేళ్ళు అమలు పరచవలసిన అగత్యాన్ని కాలేజీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. హుమాయిరెడ్డి నాయకత్వాన ఈ సంఘ కార్యవర్గ ప్రతినిధులు, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బులెయ్య వద్దకు రాయబారంవెళ్ళి నివేదించారు.

ఉపాధ్యాయుల కొరకైనను వెరవేర్చని పక్షంలో దేశాభ్యున్నతి కృషిలో తమ విధ్యుక్త కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించలేమని కూడా రాయబారవర్గ ప్రతినిధులు ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ కు చెప్పారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల అధికారులతో సంప్రదించి అన్ని కళాశాలల ఉపాధ్యాయులకు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలను రూపొందించాలని రాయబారవర్గ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులు విద్యార్థులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొని క్రమశిక్షణాపాలనతమ బాధ్యతగా ఉద్బోధించాలని ఉపాధ్యాయ ప్రతినిధులకు విద్యాశాఖ డైరెక్టర్ చెప్పారు. ఈ బాధ్యతలు విద్యార్థుల సంఖ్యాధిక్యతలో కళాశాలలో చేయుచున్నందువల్ల కళాశాలల నిర్వహణా భారాన్ని దృష్టిలో పెట్టుకొని పద్ధతిని ప్రవేశపెట్టాలని డైరెక్టరు సూచించారు.

మహబూబ్ నగర్ జిల్లాలో 238 చౌక దుకాణాలు

మహబూబ్ నగర్, అక్టోబరు 5

ప్రజలకు చౌకధరలకు ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి మహబూబ్‌నగరం జిల్లాలో 238 చౌకదుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినది. ప్రతివారం ఈ దుకాణాలకు 780 టన్నుల బియ్యము 1200 టన్నుల యెర్రజొన్నలు సరఫరా చేస్తున్నట్టు జిల్లా సివిల్ అధికారి విశ్వనాథరావు తెలిపారు. ఆహారధాన్యాలు లభించని గడ్డు రోజులలో కూడా గ్రామీణ ప్రజలకు పక్షమంగా ఆహారధాన్యాలు సరఫరా అవుతున్నాయని జిల్లాఅధికారి అన్నారు. వాన్ని వారు వెల్లడించారు.

పర్వతాకారం వల్ల రాజస్థాన్‌లో కాలక పరిస్థితులు

జైపూర్ అక్టోబరు 5 పి. టి. ఐ)

ఈ ఏడాది రాజస్థాన్‌లో వర్షాభావం వల్లనేర్పడిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలోని 26 జిల్లాలలో 14 జిల్లాలకు చెందిన మనూరు 30 లక్షలమంది ప్రజలు దుర్భర జీవనాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది రాష్ట్రంలో వచ్చే మూడు మాసాలలోపు 8 నూరు సాలెరకు సిటిబద్ధమై పర్యవేక్షణ నూరు గోదరిస్తున్నవి జైపూర్ ఉదయపూర్ పటణాల పరిస్థితి మరి అధ్వాన్నంగా ఉండగలదల తోస్తున్నది.

రాజస్థాన్ మంత్రివర్గం నేడు జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని కాటక పరిస్థితులను సమీక్షించి రాబోవటంతగా దెబ్బతినిపోవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తీకరించింది.

సరుడు 88 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తిగా ఈ ఏడాది వాటి ఉత్పత్తి 45 లక్షల టన్నులు. 60 లక్షల టన్నుల మధ్య ఉండగలదని ఉజ్జాయింపుగా అంచనా వేశారు.

మోటారుకార్ల ధర ఇంకా పెరిగే సూచన

న్యూఢిల్లీ అక్టోబర్ 5 పి టి ఐ)

మోటారుకార్ల ధర ఇంకా పెరగడం సంభవం. పరిశ్రమల శాఖ కేంద్రమంత్రి శ్రీ డి సంజీవయ్య, మోటారుకార్ల అనుబంధ పరిశ్రమల ప్రతినిధుల మధ్య నిన్న ఇక్కడ జరిగిన చర్చలలో ఈ విషయం వెల్లడైనది.

ధరల పెరుగుదలను అరికట్టడానికి సమర్థమైన చర్యలు తీసుకోవాలని మోటారుకార్ల ఉత్పత్తి దారులకు అనుబంధ పరిశ్రమల యజమానులకు శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు

మోటారు కార్ల పరిశ్రమను దృఢపరచే క్రమశిక్షణ చర్యల ద్వారా ధరల పెరుగుదలను నివారించగలరనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు. ఇందువల్ల మోటారుకార్ల కొరత మరుగు పడుతుంది. కనీస ప్రమాణాలు, ఉత్పత్తుల నాణ్యం పదిలపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అగత్యం వుందని పోవచ్చును.

మోటారుకార పరిశ్రమలో కియా రైసంస్థాన్ని కార్యసమీకరణాలను పరిశీలించాలని రక్షణమంత్రిత్వ శాఖ శాఖాపరమైన మోటారు కొనుగోలు సంస్థ నిర్వహించే విధానాలను సమీక్షించడాన్ని గురించి ప్రభావంగా ఈ చర్యలు కొనసాగాయి.

అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలని వర్తక సంఘాల అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి

సికిందరాబాద్, అక్టోబర్ 5

స్థానిక గౌలిగూడ ధర్మశాలలో నిన్న సాయంత్రం జరిగిన సికిందరాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాలలోని వివిధ వాణిజ్య సంస్థలకు చెందిన వర్తకుల సమావేశానికి నగర మాజీ మేయరు శ్రీ ఎ. రంగసాయిడు అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీ కె. పుల్లయ్య ప్రసంగిస్తూ శాసనసభలో వర్తకులకు ప్రాతినిధ్యం లేని కారణాన వారు పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారన్నారు.

వాణిజ్య వర్గాలవారు తమప్రయోజనాలు, హక్కులను పరిరక్షించుకొనడానికై కృషి చేయవలసిన అవసరం ఎంతో కలదన్నారు. వర్తకులకు శాసన సభలో ప్రాతినిధ్యం ఉండాలని ఆయన తెలిపారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టుపై పోటీ చేయడానికి తమ ప్రతినిధికి అనుమతి యివ్వవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎ. పి. పి. సి అధ్యక్షుని కోరడానికి ఈ సందర్భంలో వారు భయులపద్దకు రాయబారం పంపడానికి సమావేశం నిశ్చయించింది సికిందరాబాద్ ధ్యాన్ టోకు వర్తకుల సంఘ కార్యదర్శి శ్రీ యం. శ్రీశైలం, వందన సమర్పణ చేశారు,

మోటారుకార్ల ధర ఇంకా పెరిగే సూచన

న్యూఢిల్లీ అక్టోబర్ 5 పి టి ఐ)

మోటారుకార్ల ధర ఇంకా పెరగడం సంభవం. పరిశ్రమల శాఖ కేంద్రమంత్రి శ్రీ డి సంజీవయ్య, మోటారుకార్ల అనుబంధ పరిశ్రమల ప్రతినిధుల మధ్య నిన్న ఇక్కడ జరిగిన చర్చలలో ఈ విషయం వెల్లడైనది.

ధరల పెరుగుదలను అరికట్టడానికి సమర్థమైన చర్యలు తీసుకోవాలని మోటారుకార్ల ఉత్పత్తి దారులకు, అనుబంధ పరిశ్రమల యజమానులకు శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు

మోటారు కార్ల పరిశ్రమను దృఢపరచే క్రమశిక్షణ చర్యల ద్వారా ధరల పెరుగుదలను నివారించగలరనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు. ఇందువల్ల మోటారుకార్ల కొరత మరుగు పడుతుంది. కనీస ప్రమాణాలు, ఉత్పత్తుల నాణ్యం పదిలపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అగత్యం వుందని పోవచ్చును.

మోటారుకార పరిశ్రమలో కియా రైసంస్థాన్ని కార్యసమీకరణాలను పరిశీలించాలని రక్షణమంత్రిత్వ శాఖ శాఖాపరమైన మోటారు కొనుగోలు సంస్థ నిర్వహించే విధానాలను సమీక్షించడాన్ని గురించి ప్రభావంగా ఈ చర్యలు కొనసాగాయి.

వికలాంగులపట్ల శ్రద్ధ వహించడం అవసరం

డాక్టర్ సుశీలా నయ్యర్ ఉద్బోధ

మెట్టూర్, అక్టోబర్ 5

వికలాంగులూ అవిటివారూ ఇతర బలహీన వర్గాలకు పునరావాస సౌకర్యాలు కల్పించి సంఘటిత వ్యాయామాన తమ విధికార్యక్రమాలను నిర్వహించుకోవడానికి వీలుకల్పించడం, వారగరికి జాతిగా భారతీయుల అందరికీ కర్తవ్యమని కేంద్రఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖామంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ అన్నారు.

వాక్, శ్రవణేంద్రియ లోపాల చికిత్సాశాస్త్రంలో ఎం. ఎస్. పి. డిగ్రీ కొర్సును ప్రవేశపెట్టిన తొలి విశ్వవిద్యాలయం మెట్టూరు విశ్వవిద్యాలయమేనని పోమ్మగాడ్యుయేట్ కొర్సులతోపాటు వైద్యవిద్యార్థులకు స్కాలర్షిప్ కొర్సులను కూడా ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలు అప్పటికిలోనూ ఈవిషయాలలో అట్టి విద్యార్థులకు వసతి కల్పించడానికి కేంద్రాన్ని పెంచాల్సిందిగా కూడా అమె సూచించారు.

ప్రారంభంలో మానవత్వ శాస్త్రాలలోనూ, విజ్ఞానశాస్త్రాలలోనూ పట్టభద్రులైనవారు ఈ సంస్థలో శిక్షణ పొందగలరని, రెండేళ్ళలో వారు ప్రావీణ్యం సంపాదించి చికిత్సలు చేయడానికి సిద్ధంకాగలరని, మహాత్మాగాంధీ జయంతి రోజున ఈసంస్థకు ప్రారంభోత్సవం జరపడం ఒక పుణ్యవిశేషమనీ, డా॥ నయ్యర్ అన్నారు.

ప్రజలందరికీ సమానావకాశాలు కల్పించడమే ప్రజాస్వామిక భారతదేశం లక్ష్యం కావున ప్రత్యేకవర్గాలవారికి కూడా సమాజంలో సమానావకాశాలు కల్పించడంద్వారా బాపూజీ అభీష్టాన్ని తీర్చగలుగుతున్నామని అమె అన్నారు. అంగవైకల్యంగల కొంతమంది దురదృష్టవంతులు ఇతర రంగాలలో విశేష కీర్తిప్రతిష్ఠలు అర్జించినవారు ప్రదర్శనలో పాల్గొనడం ఇందుకుదృష్టాంతంగా పేర్కొనవచ్చునని అమె చెప్పారు. అవయవ లోపాలను మొదట్లోనే గుర్తించి వాటివల్ల ఏర్పడే ప్రతికూలతలు నివారించడానికి కొన్ని పరిశోధనా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయనీ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కృషిచేస్తున్నదనీ అవయవాలూ, శ్రవణ పాటవాలనూ తయారు చేస్తోందని కూడా తెలియ చేశారు. ఈ దిశగా విధానాలలో తగినంత మందికి శిక్షణ యిచ్చి అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి దీర్ఘకాలం పట్టినా ఈ కృషికి అంకురార్పణ జరిగినందుకు ఆనందిస్తున్నామని చెబుతూ ఈ సంస్థలో శిక్షణ పొందడానికి వచ్చిన పట్టభద్రులకు అమె అభినందనలు తెలియ చేశారు

ఎన్నికలలో పోటీకి కల్వకుర్తి వ్యక్తికే పార్టీ టిక్కెట్టు

ఎ.పి.సి.సి కి కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 5 ఎ ఎన్. ఎస్

మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి నియోజక వర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశమై వచ్చే జనరల్ ఎన్నికలలో పైన ఈ నియోజకవర్గంనుండి పార్టీ టిక్కెట్టుపై అసెంబ్లీకి పోటీ చేయడానికి స్థానిక కాంగ్రెస్ వారికి అవకాశం కల్పించ వలసిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తిచేసారు నిన్నటి కార్యకర్తల సమావేశానికి హాజరైన ప్రముఖులలో కాబూకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి రఘుపతిరావు కల్వకుర్తి పంచాయితీ సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డి శ్రీ వెంకటరెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటి అధ్యక్షుడు శ్రీ సి. మోహన్ రెడ్డిస్థానిక భూమిపనాళా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి చెన్నారెడ్డి, శ్రీయుతులు అయ్యపరెడ్డి యం లింగారెడ్డి, శ్రీనివాసాచారి కమలాకాంతరావు ఎస్. ప్రతాప్ రెడ్డి పాండు రంగారెడ్డి తదితరులు.

కల్వకుర్తి నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పోటీచేయడానికితగిన పాఠశాలకు చెందిన వ్యక్తికి పార్టీ టిక్కెట్టు ఇవ్వడం అవ్యాయమని తమారి అయిదా స్థానిక వ్యక్తిని పార్టీ అభ్యర్థిగా నిర్ణయించాలని సమావేశంలో ప్రతిపాదించిన ప్రముఖులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేసారు ఈ విషయాన్ని ఎ పి సి. అధ్యక్షుడు సావధానంగా పరిశీలించి కల్వకుర్తి ఎప్పుడైనా నాయకులు రేపూర్చేటట్టు చూడగలరన్న ఆశాభావాన్ని వారు వెల్లడించారు.

బంద్ ఉద్యమంపై 10న కార్యాచరణ సమితి సమావేశం

హైదరాబాద్ అక్టోబర్ 5 (ఎ ఎన్ ఎస్)

ప్రజా వ్యతిరేక కార్యాచరణ సమితి సమావేశం లోగడ ప్రకటించినట్టు ఈనెల 8వ తేదీన జరిగిన 10వ తేదీన జరుగనుండని సమావేశకర్తలు శ్రీయుతులు ఎన్. ప్రభాకరరావు ఎన్. రాజశేఖర రెడ్డి టి. చౌదరి సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు

ఆంధ్రప్రదేశ్ బంద్ ఉద్యమ నిర్వహణకు రాష్ట్ర ప్రజలను సమయోచితపరచడమే తదనంతర దిశల్లోనూ సమితి ప్రతినిధులు పర్యటించి తేదీలుకూడా మారినట్టు ఆ ప్రకటనలో తెలిపారు. సమితి ప్రతినిధులు మూడు జట్లుగా ఏర్పడి రాష్ట్రంలో పర్యటిస్తారు.

తొలిజట్టు కర్నూలు ఈనెల 10వ తేదీన విజయవాడ 12వ తేదీన ఏలూరు 13వ తేదీన రాజమండ్రి. 14వ తేదీన గుంటూరు. 16వ తేదీన కర్నూలు, 17వ తేదీన పొద్దుటూరు. 18వ తేదీన వెలూరు పటణాలలో పర్యటించి బహిరంగ సభలలో ప్రసంగిస్తారు

రెండవజట్టు కర్నూలు ఈనెల 10వ తేదీన కొత్తగూడెం, 12వ తేదీన ఖమ్మం. 13వ తేదీన వరంగల్ 14వ తేదీన కరీంనగర్. 15వ తేదీన నిజామాబాద్, 16వ తేదీన సిద్దిపేట. 17వ తేదీన మెదక్ 18వ తేదీన భువనగిరి 19వ తేదీన నల్లగొండ. 20వ తేదీన వాగర్ కర్నూలు పటణాలు సందర్శిస్తారు.

మూడవ జట్టు కర్నూలు ఈనెల 12వ తేదీన కాళహస్తి, 13వ తేదీన తిరుపతి 14వ తేదీన కడప. 15వ తేదీన అనంతపురం. 16వ తేదీన గుంతకల్ 18వ తేదీన తమ తపురంపట్టణాలలో బంద్ ఉద్యమం గురించి ప్రజలకు వివరించి సమాయత్తపరుస్తారు

వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి

కౌలు, కార్మికవర్గ ప్రజల కొరకైన పాదయాత్రకై బస్సు కార్యాచరణ సమితి నిర్వహించ తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ బంద్ ఉద్యమంలో పాల్గొని దానిని జయప్రదం చేయవలసినదిగాకోరుతూ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ కె మోహన రావు, ప్రధాన కార్యదర్శి గుంటూరు భావయ్య వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

తిలక్‌నగర్ బస్తీ కమిటీ ఎన్నికలు

హైదరాబాద్ అక్టోబర్ 5

అబిడ్స్ పేట సమీపంలోని తిలక్ నగర్ బస్తీ కమిటీ ఎన్నికలు స్థానిక మునిసిపల్ కార్పొరేటర్ శ్రీ పి. బాలరాజ్ అధ్యక్షతన ఇటీవల జరిగినవి

సూతన కార్యవర్గానికి దిగువ పదవులు ఎన్నికైనారు:-

శ్రీయుతులు వి ఆర్. విశ్వనాథమ్ అధ్యక్షులు. జి. యాదయ్య ఉపాధ్యక్షులు: పి. యెల్లయ్య కార్యదర్శి. వి నరసింగ్ రావు సంయుక్త కార్యదర్శి యం. అగన్నాథము కోశాధికారి. యం. యెల్లయ్య. అర్గనైజర్ ఆర్ కె. నరసిమ్మ అసిస్టెంట్ అర్గనైజర్ ఆర్. యస్. మల్లప. బిల్ కలెక్టర్.

గోవధ నిషేధానికి ఆందోళన తగదని నందా హితవు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (యు.ఎన్.ఐ)

గోవధ నిషేధసమస్యపై ఆందోళనోద్యమం ప్రారంభించడానికి పూనుకోవద్దని, హోంమంత్రి శ్రీ జి ఎల్ నందా, నిన్న విద్యార్థుల గోరక్షణ సంఘానికి విజ్ఞప్తిచేశారు.

పెక్కురాష్ట్రాలు ఇదివరకే గోవధను తమరాష్ట్రాలలో నిషేధించివాయని ఈ నిషేధాన్ని త్వరలో అమలుపరచే సందర్భంలో ఇతరరాష్ట్రాలతో కూడా ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నానని హోమ్‌మంత్రి విద్యార్థుల సంఘానికి తెలిపారు.

గోసంరక్షణకు తోడ్పడగల చర్యల సందర్భంలో అనుసరణీయమైన పాటిని నిర్ణయించడానికి మరి ఘటిత ప్రజాభిప్రాయం సేకరించమని రాయబారవర్గ ప్రతినిధులను శ్రీ నందా కోరారు ఈసమస్యను పరిష్కరించడానికి వివిధ స్థాయిలలో సమగ్రమైన అధ్యయన పరిజ్ఞానం చర్చ అవసరం. ఈ విషయాన్ని శ్రద్ధాపూర్వకంగా పరిశీలించాలి. కాబట్టి ఈసమస్యపై ఆందోళన జరపడమనే ప్రసక్తికి అవకాశం లేదని శ్రీ నందా చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి ఉన్న జాతీయ సమస్యని పేర్కొంటూ ఆందోళనకారులు, అట్టి సమయంలో తమకు ప్రాతినిధ్యం కావాలని రాయబారవర్గ ప్రతినిధులు హోమ్‌మంత్రి విజ్ఞప్తి చేశారు ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ నందా సమాధానం చెప్పారు.

గోసంరక్షణ చేపట్టడానికి ప్రజాసమయిక కర్తవ్యమని, ఈ సందర్భంలో ఏకక్కవర్గమయినా ఆందోళనోద్యమానికి తలపడవలసిన అగత్యం లేదని హోమ్‌మంత్రి వివరించారు

రాజ్యాంగరీత్యా ఈవిషయం రాష్ట్రాధికారాల జాబితాలో చేరినందువల్ల గోవధ నిషేధానికి సంబంధించిన చర్యలను రాష్ట్రప్రభుత్వాలే తీసుకోవలసి ఉంటుంది అనప్పటికి ఈ సందర్భంలో రాష్ట్రాలకు తోడ్పడడానికి కేంద్రప్రభుత్వం సర్వవిధాల సహకరిస్తుందని హోమ్‌మంత్రి రాయబారవర్గ ప్రతినిధులకు హామీని ఇచ్చారు.

క్షయవ్యాధి నిర్మూలన కృషికి ప్రజాసహకారం

న్యూఢిల్లీ అక్టోబర్ 5

టి బి నీళ్ళ అమ్మకం ఉద్యమం సంతృప్తికరంగా రాష్ట్రపతి ఒక సందేశాన్ని యిస్తూ ఇప్పటికీ క్షయ ప్రభావ హేతువుగా వున్న మన దేశంలో ఈ రోగాన్ని అణచివేయడానికి శక్తివంతమైన మందును కనిపెట్టడం ఎక్కడ అవసరమో ప్రజాసహకారాన్ని పొందడకూడా అంతే అవసరమని అన్నారు ఆ విధమైన ప్రజాసహకారం అరికి మొత్తంలో లభించగలదనివిశ్వసిస్తున్నామని ఈఉద్యమం విజయవంతం కావాలని అభిలషిస్తున్నామని రాష్ట్రపతి అన్నారు.

జనవాణి

నర్సూరులో సబ్ పోస్టాఫీసు అగత్యం

అర్యా

కర్నూలుకు 8 మైళ్ళ దూరంలో ఉన్న నర్సూరు 6వేల జనాభాగల పెద్ద గ్రామం. ఇక్కడ పరిమిత ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయితీ జూనియర్ బేసిక్ పాఠశాల ఉర్దూ స్కూలు, పశుగణాభివృద్ధి కేంద్రం ఎ. ఎ. టి. కంపెనీ శాఖా కార్యాలయం మొదలైనవి కలవు. కేంద్రం గని అయిల్ పోసెటి విశాల సహకార సంఘపు తోళ్ళపరిశ్రమ కేంద్ర మహిళా సమితి శాఖ మలేరియా నిర్మూలన కేంద్రం ఎల్. యస్. డి స్పెన్సరీ మొదలై

నేడు రేపు మధ్యాహ్నం
3 గంటలకు ప్రత్యేక మ్యాట్నీలు
మ్యాట్నీలు
ఆకాశరామన్న
బాలారావు రాజబాల, రాజశ్రీ
రాజబాబు
తాజ్ మహల్ -మల్లేపల్లి

ఆఖరుసారి వేలం
హైదరాబాదులో మూసివున్న పెట్టెయి బాబాగ్ లో 17,2,780 నెం.బరుతో 4 పళ్ళాలు మిగిలివున్న ఒక అర్జెంటు డిజైను శనివారం 9-10-66న ఉదయం 10-00 గంటలకు విడివిడిగా వేలం వేయబడును. పైటు, కుర్చీయి, మూలాదా ఫ్లోరింగు, గరాజి మంచి పరిస్థితి ప్రాంతంలో మొత్తం 1100 చ.గ. వైశాల్యం వుంది.
అస్గర్ అండ్ సన్స్
ఆక్షనీర్స్ యాకుత్‌పుర.
(పైగవ్ పల్లి బిల్డింగ్ నెం. 22-8-177)

రు. 6/-కే వాచి

మా చేయి మన ఏప్రిల్ పరకం క్రింద రు. 6కే 15 జాయింట్ రిస్ట్ వాచి ఇవ్వబడ్డాయి. వీటితో మీకు అదనంగా రు. 1-52 అదనం. ఈ పరకం మా హామీమీద.
పెంటు ప్రచారం కోసం చేయబడుతోంది. వద్దనుకుంటే 3 రు. ముందర ఇవ్వబడును.
LONDON TRADING AGENCY
P.B. No. 88 (ABS) JULLUNDUR CITY

పబ్లిక్ నోటీసు
ఇందుమూలముగా తెలియ చేయునదేమనగా శ్రీయుత అకుల అడ్వయ్య తండ్రి అగయ్యనివారసులు లంగర్ హౌజ్ హైదరాబాదు గారు. లంగర్ హౌజ్ హైదరాబాదులో వుండబడే తన రెండవ తమ్ముళ్ళగృహమును (నెం:బరు 9-1-210 హాల్లోయిటుకు అమ్ముటానికి ఒప్పుకుని విక్రయ అగ్రిమెంటు వ్రాయించివారు గ్రాంథ అడ్వాన్సుకూడా తీసుకొనివారు గృహమునకు సంబంధించి ఎవరికి ఏ విధమైన హక్కు వుంది. విక్రయదస్తావేజు పై వారితో వ్రాయించుకొనుటకు ఎలాంటి అభ్యంతరము వుండిన ఈ నోటీసు మంది వారము రోజులలోగా క్రింది అడ్రసు పై లెటర్ డిప్యుతోనూ అక్షేపణ తెలుపుకొనవలసినది. లేని యెడల విక్రయదస్తావేజు రిజిస్ట్రి అగ్రిమెంటు ప్రకారము చేయించుకొనబడును. అనంతరం వచ్చే క్లెయిమ్స్ చెల్లవేరదు.
(జి. రామకృష్ణయ్య)
అడ్రసు నోటు
15-3-486 ఫిల్ ఖానా,
హైదరాబాదు-అ.ప్ర
(B.A.P.)

ప్రకటన
కేరుకు చివర "లిమిటెడ్" అనుపదము గాని "ప్రయివేట్ లిమిటెడ్" అను పదముగాని చేర్చకుండా పత్రులు కార్యరతలను పరిమితంచేస్తూ దిగువ తమ పరచిన కంపెనీలపేర్లకు ఎదురుగాగల వ్యక్తులు చీఫ్ ప్రమోటర్లుగా మరియు ప్రెసిడెంటుగా ఆయాకంపెనీలు రిజిష్టరు చేసుకొనవలసిన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తులు పంపబడినవి 1956 కంపెనీల చట్టములోని 25వ సెక్షన్ క్రింద 1962 ఆంధ్రప్రదేశ్ కంపెనీల చట్టము క్రింద మూలముగా నోటీసు ఇవ్వడమైంది
1. వట్ట అలాక్ టెస్. చీఫ్ ప్రమోటర్, తుడుముల దిన్నె ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (తుడుముల దిన్నె) పత్తూరు ఖాజీపేట పి.ఒ కడప జిల్లా 2. తమ్మిరి వెంకట సుబ్బరాయుడు చీఫ్ ప్రమోటర్ కోవేటిరాయ సంధిదిలా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ కోవేటిరాయ సంధిదిలా (గా) అండ్ (పి.ఒ) వయా రాజంపేట్ తోడూరు రాజంపేట తాలూకా కడప జిల్లా.
ఈ కంపెనీల ప్రధాన లక్ష్యములు- ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ పరోక్షాదయ పద్ధతి ప్రకారము కోవేలకొట్టుట ఈ సంస్థల నియమావళి పత్రములో చెప్పిన చిరునామాలలో చూసుకొనగలము.
ఏ వ్యక్తికైనా ఈ పత్రికలో లేక కార్పొరేషన్ కాయిదా ఈ విధముగా దరఖాస్తులు పంపుకొనే విషయములో ఏమైనా అక్షేపణలు ఉన్నట్టయితే తాటిని ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజులలోగా ప్రాంత మూలకముగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రటరీ గారికి మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కంపెనీస్ పి.బి 5 హైదరాబాదు చిరునామా అకు తెలియచేయవలెను.

లీబెల్ సరిపద్దులకు సేనలు పంపేందుకు మధోక్ సూచన

కలకత్తా అక్టోబరు 5 (పిటిఐ)
ఘూటాన్ లోయ సమీపంలో చైనా సైనికులు భూటాన్ లోకి అక్రమంగా ప్రవేశించినట్టు వెలువడిన నివేదికలు "ప్రమాదకరమైన పరిణామమని" భారత జనసంఘ అధ్యక్షులు శ్రీ బాలరాజ్ మధోక్ నిన్నటి రోజున ఇక్కడి విలేకరులతో అన్నారు. చైనా పన్నిన కుట్రను ప్రతిఘటించడానికి భారతీయ భద్రతాదళాలను వెంటనే భూటాన్-టిబెట్ సరిహద్దులకు పంపాలని ఆయన సూచించారు.
చైనీయుల అక్రమ ప్రవేశ పరిణామాన్ని తూర్పు ప్రాంతంలో పాకిస్తాన్ తోడ్పాటుతో కొనసాగిస్తున్న వైమానిక విధ్వంసాల కార్యకలాపాల దృష్ట్యా పరిశీలిస్తే, హిమాలయాల లోని మార్గాలు పూర్తిగా మంచుతో కప్పివేయబడకపోవడానికి ముందుగా అక్టోబర్-నవంబర్ నెలలో చైనా పాకిస్తాన్ "పదో ఒక భారీదాడికు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోందని శ్రీ మధోక్ చెప్పారు
భారత, పాకిస్తాన్‌ల సర్వసేనాధ్యక్షుల సమావేశంలో ఉభయులమధ్య అవగాహన కుదిరిన ఉద్రిక్తతను పురస్కరించుకొని, ఇటీవల ప్రధాని రక్షణ మంత్రి శ్రీ చవ్వాన్ చేసిన ప్రకటనను "ఉదాత్తతను" మాత్రమే వెలడిస్తున్నందుకు ఆనందం వ్యక్తపరచిన ఇక్కడ జరిపిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో విలేకరులు వెలిబుచ్చారు.
పాకిస్తాన్ చైనాల పట్ల ప్రస్తుతం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఉత్కృష్టమైన సర్వసమ్మతమైందని శ్రీ మధోక్ అభివర్ణిస్తూ ఈ విధానాన్ని పూర్తిగా మార్చుకోవడం మిక్కిలి అవసరమని చెప్పారు.
"చైనా కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొనిన విస్మృతి పై విశ్వ రహస్యాలను వెలడించడం వల్ల ప్రయోజనమేమిటని" శ్రీ మధోక్ ప్రశ్నించారు. తూర్పు ప్రాంత పరిస్థితి దృష్ట్యా పశ్చిమ చర్య తీసుకోవడం అవసరమని కూడా ఆయన చెప్పారు.
ప్రస్తుత పరిస్థితిని యెదుర్కొనే సందర్భంలో శ్రీ మధోక్ పంచ సూత్ర కార్యక్రమాన్ని సూచించారు.
"హింస విద్రోహులతో చర్చలు జరపడం రద్దు చేయాలని విచ్ఛిన్న శక్తులను అణచివేయడానికి భద్రతా దళాలకు సంపూర్ణమైన స్వేచ్ఛ నివ్వాలని" ఆయన చెప్పారు.
అస్సాం, నేపా మణిపూర్, నాగా ప్రాంతం, త్రిపురాలలోనూ, తూర్పు ప్రాంతపు పరిపాలనా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి దేశరక్షణ పాలిత పరిధి కాగల ఒక ఉన్నత అధికార కమిషన్ నెలకొల్పాలనికూడా ఆయన సూచించారు.

జాతీయ వేతనాల కమిషన్ ఆవశ్యకత

ఎస్. ఆర్. కులకర్ణి హెచ్చరిక

లోంబాయి, అక్టోబరు 5
హిందూ స్థానీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ ఇండియా అప్పీలుపై సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును పురస్కరించుకొని ఒక ప్రకటన చేస్తూ, రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలకు అనుగుణంగా, కేంద్ర, రాష్ట్ర, స్థానిక పరిపాలనా సంస్థల ఉద్యోగులతో సహా ప్రభుత్వరంగ సంస్థలన్నిటిలోని సిబ్బందికి కనీస ప్రభుత్వంతో సహా వేతన పద్ధతిని ప్రైవేటు రంగ సంస్థలలోని వేతనాలతో సమానమైనదిగా పెంపొందించాలని అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి కోరారు.
ఎక్కడ పనిచేసే వారైనా అన్ని రకాల కార్మికులు ఉద్యోగులకు న్యాయమైన, సమంజసమైన వేతనాలను కనీస వేతనాన్ని రూపొందించే నిమిత్తం అత్యున్నత అధికార జాతీయ వేతనాల కమిషన్ ను నియమించాలని శ్రీ కులకర్ణి సూచించారు.
వివిధ యూనియన్లతో సంప్రదించి ఆ కమిషన్ పరిశీలనాంశాలను నిర్ణయించాలని ఆయన కోరారు.

కాశ్మీర్ మంత్రి

కుమారులిద్దరి అరెస్టు

జమ్మూ అక్టోబరు 5 (పిటిఐ)
జమ్మూలోని ఒక చర్చి ఆవరణలోకి అనుమతి లేకుండా ప్రవేశించారనే నేరంపై కాశ్మీర్ పునరావాస శాఖ మంత్రి శ్రీ బిలోచన్ దత్ కుమారులిద్దరిని పోలీసులు నిన్న ఉదయం అరెస్టు చేశారు.
ఆయన కుమారులు కిద్దరి చర్యపై చర్చి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసారు విద్యార్థులు కూడా గత వారం ప్రదర్శనలు జరిపారు.
ఈ కుమారులు నిజంగా నేరం చేసి ఉంటే ఏ చర్యకయినా గైరోన్నవచ్చని అధికారులకు మంత్రి నిన్న స్పష్టంగా తెప్పారు.

డివిజనల్ అకౌంటెంట్లు జీతాలస్కేలు సవరించాలని విజ్ఞప్తి

అఖిలభారత సమాఖ్య తీర్మానం

విశాఖపట్నం, అక్టోబర్ 5
డివిజనల్ అకౌంటెంట్ల సమ అఖిల భారత సమాఖ్య సర్వసభ్య సమావేశం ఈ నెల 1న ఇక్కడ జిల్లాపరిషత్తు సమావేశ హాల్ లో జరిగింది. సమావేశానికి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ డి ఆర్ మధా అధ్యక్షత వహించారు. సుదూర ఆంధ్రప్రదేశ్ పశ్చిమబెంగాల్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ జిల్లాల రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. డివిజనల్ అకౌంటెంట్ల సమాఖ్య రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బారావు ప్రతినిధులకు ప్రత్యేకంగా స్వాగతం చెప్పారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె పాల్ ఇటీవల కంప్ట్రోలర్ అడిటర్ జనరల్ లతో జరిపిన చర్చలను వివరించి సంస్థ కార్యక్రమ నివేదికను సమావేశానికి అందజేసారు
డివిజనల్ అకౌంటెంట్ల జీతాల స్కేళ్ళను సవరించవలసిందని వారి హోదా స్థాయిలను మెరుగుపర్చవలసిందని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లభిస్తున్న అన్ని రకాల భత్యాలు వివిధ రాష్ట్రాలలోని డివిజనల్ అకౌంటెంట్లకు లభించేటట్టు చూడవలసిందని సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేసింది.
డివిజనల్ అకౌంటెంట్ సమాఖ్య సూచిత కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీయుతులు డి ఆర్. మధా, యు పి ఆర్. కె. పాల్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.ఎస్. రామప్రసన్న (పశ్చిమ బెంగాల్) సహాయ కార్యదర్శి శ్రీ వి. రామచంద్ర (మద్రాస్) పత్రికా కార్యదర్శి కి ఒక ప్రతినిధి చొప్పున 9 మంది కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికైనారు సమాఖ్య సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. రామచంద్ర సమర్పణ చేశారు.

నాంపల్లి స్టేషన్‌లో 30 విదేశీ వాచీల జప్తు

హైదరాబాద్ అక్టోబర్ 5
(పి. టి. ఐ)
నిన్న నాంపల్లి స్టేషన్ లో పెట్రల్ ఎక్సైజ్ కస్టమ్స్ శాఖల సిబ్బంది లోకాయి నుండి వస్తున్న ఒక ప్రయాణికుని వద్ద సుమారు 80 వేల రూపాయల విలువ చేయు 30 రిస్టు వాచీలను వశపరచుకొన్నారు ఇవి వాచీలు విదేశాల నుండి దిగుమతి అయినవని దిగుమతిదారులు వీటికి ఎక్సైజ్ సుంకాలు చెల్లించలేదని అధికారులు విలేకరులకు తెలిపారు. నగరంలోని సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాధికారులు శ్రీయుతులు ఎస్. రామన్, డి. వెంకటేశ్వర్లు నాయకత్వాన ఎక్సైజ్ కస్టమ్స్ శాఖల సిబ్బంది ఈ గడియారాలను స్వాధీనం చేసుకొన్నారు.

కాశ్మీర్ అసెంబ్లీ నుండి బక్షీ ప్రభృతుల వాకౌట్

శ్రీనగర్ అక్టోబర్ 5 (యుఎన్ఐ)
జమ్మూ కాశ్మీర్ లో ఇటీవల వరదల గురించి నాయిబా తీర్మానానికి స్పీకర్ నిన్న అనుమతి నిరాకరించినందుకు నిరసనగా బక్షీ గులామ్ మహమ్మద్ నాయకత్వంలో 18 మంది ప్రతిపక్ష సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

అనంత్ అంతార్కర్ మరణం

పూనా అక్టోబర్ 5 (యు.ఎన్.ఐ)
మహాపండిత రచయిత జర్నలిస్టు అయిన అనంత్ అ. కార్కర్ నిన్న మధ్యాహ్నం మృతిచెందారు. అ కార్కర్ హంస, మోహిని నవల్ అనే మూడు మరాఠా పత్రికలను స్థాపించి సంపాదకత్వం వహించారు.

తూర్పు పాకిస్తాన్‌లో తుఫానువల్ల ఏడువేల మంది మృతి

ఢాకా, అక్టోబర్ 5 (ఎ. పి)
తూర్పుపాకిస్తాన్ కోస్తా ప్రాంతంలో గత శనివారం వాడు వీచిన తుఫాను వల్ల రెండు వేల మంది ప్రజలు మరణించారని పాకిస్తాన్ వార్తా సంస్థ ప్రకటించింది.
అతుపానులో మృతుల సంఖ్య మూడు వేల వరకు కూడా ఉండవచ్చని కొన్ని వర్గాల వారు చెప్పారు.
హాతియా, సాండ్విప్ దీవులు దాదాపు జాళనమై పోయాయనీ, అక్కడి ప్రజల కోసం హెలికాప్టర్లా నుంచి నీరు తరలిస్తున్నారని తెలుస్తున్నది.
ఒక్క సాండ్విప్ ప్రాంతంలోనే వేయి మంది మరణించి ఉంటారని ఆ ప్రాంతం నుండి వచ్చినవారు చెప్పారు.
హాతియాతోసహా బంగాళాఖాతానికి ఈశాన్య దిశలోఉన్న తుఫాను ప్రాంతంతోటి ఇంతవరకు మళ్ళీ కమ్యూనికేషన్ సౌకర్యాలు నెలకొనలేదు.

ఒరిస్సా మంత్రులమధ్య సామరస్య సాధనకు పిసిసి అధ్యక్షుని కృషి

భువనేశ్వర్ అక్టోబర్ 5 (పిటిఐ)
ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ మంత్రివర్గంలోని ఆయన సహచరులకు మధ్యవర్తిగా విశేషాలను, పిసిసి అధ్యక్షుడు విజయ్‌కుమార్ పాణి పరిష్కరించడానికి యత్నిస్తున్నారు.

పొగాకు పంటలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ!

రోగోర్® మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి
రోగోర్, అనేక వందలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, వేళ్ళ ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే ఏ పీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.
టాటా ఫైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులకు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించి.
రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ పొగాకు పంటల మీద...అత్యధిక, మంచి పంటలను పొందుదురని నిశ్చయపరచుకోండి.
®రోగోర్ మంచెబాటిసి, మిలాన్, ఇటలీ, యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.
టాటా ఫైసన్ ఉత్పత్తి
TATA FISON RALLIS
టాటా ఫైసన్ రాలీస్
ROGOR

ఆకాశవాణి

శుక్రవారం 7-10-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
ఉ6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృముఖ్యాలు 6-50(విజయవాడనుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము (విజయవాడనుండిరిలే) 7-45 విరామ సంగీతం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 గంగూబాయ్ హంగల్; అయాల్ 9-00 వాతావరణ సూచన (ప్రసారసమాప్తి.
మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 పనిలాభాలు (విజయవాడనుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్ర పద్యాలు 1-60 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన, ఎస్.వరలక్ష్మి, పి.వి శ్రీనివాస్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ప్రాదేశిక సంగీత్ 2-30 ప్రసార సమాప్తి.
